తెలుగు దినపత్రిక

# సిద్ధిపేట పవర్

ప్రతిక్షణం ప్రజల పక్షం

గురువారం | 19-02-2025 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు | సంపుటి 01 | సంచిక 32 | వెల : 06 రూ

## నిరుద్యోగుల, ఉద్యోగుల గొంతుక ప్రసన్న హరికృష్ణ ను గెలిపించండి




సిద్ధిపేట పవర్ దినపత్రిక: పదవుల కోసం కాదు, సమస్యల పరిష్కారం అన్న నినాదంతో ముందుకు వస్తున్న విద్యావేత్త, సామాజిక ఉద్యమకారుడు, తన 19 సంవత్సరాల ఉద్యోగానికి రాజీనామా చేసి.. నిరుద్యోగుల, ఉద్యోగుల అండగా ఉండటానికి ముందుకు వచ్చిన ప్రసన్న హరికృష్ణను గెలిపించి, శాసనమండలికి పంపాలని నిరుద్యోగ హక్కుల నేత, అశోక అకాడమీ డైరెక్టర్ అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ నిరుద్యోగులు ఉద్యోగులు పట్టబద్రులు బిఎస్పి బలపరిచిన అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కు 3వ నెంబర్ పై మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన నిరుద్యోగ సమస్యలు ఎట్లా ఉన్నాయో అట్లనే ఉన్నాయి. గత టీఆర్ఎస్ ప్రభుత్వము, ప్రస్తుత ప్రభుత్వము నిరుద్యోగులకు తీవ్రమైనటువంటి అన్యాయం చేస్తున్నాయి. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పేసి కేవలం 12000 ఉద్యోగాలే ఇప్పటివరకు నింపడం జరిగింది. అలాగే ఉద్యోగులకు సంబంధించి 317 జీవో తీసుకొచ్చి ఇబ్బందుల గురి చేశారు. అలాగే ఉద్యోగులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఇవ్వలేని పరిస్థితులలో ఇవాళ్ళ రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగుతున్నాయి. ఈ విద్యార్థుల గురించి, నిరుద్యోగుల గురించి మాట్లాడే నాథుడే కరవవుతున్నాడు. ఓయూ విద్యార్థి గౌస్ మాట్లాడుతూ 19 సంవత్సరాలుగా ఉద్యోగ జీవితాన్ని కొనసాగించిన, అలాగే ఒక లెక్చరర్ గా పనిచేసినటువంటి ప్రసన్న హరి కృష్ణకి నిరుద్యోగ సమస్యలు, విద్యార్థుల సమస్యలు, ఉద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తి, మేధావి యూనివర్సిటీలలో చదువుకున్నటువంటి వ్యక్తి అయినటువంటి ప్రసన్నను గెలిపిస్తే చట్టసభల్లో వాళ్ళ తరఫున తమ వానిని వినిపించి వాళ్ళ గలాన్ని వినిపించి, వాళ్ళ సమస్యల పరిష్కారానికి ఆయన ముందుండి పోరాడుతారని మీకు స్పష్టంగా చెబుతున్నాను. డబ్బుల సంచులతో వస్తున్న బీజేపీ, కాంగ్రెస్ వ్యక్తులను గెలిపిస్తే వాళ్ల ఆస్తులు పెరుగుతాయి తప్ప.. సమస్యలు పరిష్కారం కావన్నారు. ఇంగ్లీష్ ఫ్యాకల్టీ కేసీఆర్ మాట్లాడుతూప్రభుత్వ బడి మూత పడుతుంది, కార్పొరేట్ రాజ్యమేలుతుంది. జి వో .46, జి వో.29, జి వో .317 లతో నిరుద్యోగులను, ఉద్యోగులను రోడ్డున పడేశారన్నారు. ఓయూ విద్యార్థి నేత సుకేశ్, జగదీశ్, ప్రణీత్, రంజీత్ పాల్గొన్నారు.

## పట్టభద్రుల, ఉపాధ్యాయ బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులు విజయం ఖాయం



సిద్దిపేట పవర్ దినపత్రిక: బిజెపి ఎమ్మెల్సీ పట్టభద్రుల , ఉపాధ్యాయ అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమని చేవెళ్ళ బిజెపి ఎంపి విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని విఏఆర్ బాంకెట్ హాల్ లో బీజేపీ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యం ఎంఎల్ సి ఎన్నికలతోనే బీజేపీ గెలుపు ప్రారంభిస్తుందని అన్నారు. గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమని, మెజార్టీ మీదనే దృష్టి పెట్టమన్నారు. కుల మత ప్రాంతాలతో విడదీయలేని చాలా ప్రయత్నాలు చేశారు. 2014నుండి మోడీ హవా ప్రారంభమైందని చెప్పారు. దేశంలోని విద్రోహ శక్తులు విదేశాలతో కలిసి దేశాన్ని విడదీయలని చూస్తున్నారని ఆరోపించారు. బీజేపీ వచ్చాక కోట్లాది మంది ప్రజలు పేదరికం నుండి బయట పడ్డారని పేర్కొన్నారు. మధ్య తరగతి ప్రజలకు కేంద్ర బడ్జెట్ లో బీజేపీ పెద్దపీట వేసిందన్నారు. మోడీ వచ్చాక 10వేల మెడికల్ సీట్ల సంఖ్య పెంచారు. తెలంగాణ రైతులను ఆదుకోవాలని మోడీ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరిస్తున్నారని అన్నారు. కేంద్రం నిధుల ద్వారానే రాష్ట్రంలోని మున్సిపాలిటీ లు నడుస్తున్నాయని తెలిపారు. మోడీ వచ్చాక ఎన్నో అభివృద్ధి పనులు చేశారు. అంబేద్కర్ ను, రాజ్యాంగాన్ని అవమాన పర్చిన వారే నేడు మోడీ నీ విమర్శిస్తున్నారని మండి పడ్డారు. ఓటర్లు ఓటేసి ముగ్గురు బీజేపీ ఎంఎల్ సి అభ్యర్థులు గెలిపించాలని కోరారు. తెలంగాణ బడ్జెట్ లో విద్య కి అన్యాయం చేశారని కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూది శ్రీకాంత్ రెడ్డి, విద్య సాగర్, జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి, సీనియర్ బిజెపి నాయకులు వంగ రామచంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విభీషన్ రెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, సత్యనారయణ, కోడూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఓ పి ఎస్ పై ఇచ్చిన హామీని నెరవేర్చాలి

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాడుదాం
- ఉపాధ్యాయ ఉద్యోగులను ఆసరా చేసుకొని ఎంతోమంది ఎదిగారు
- నాయకులు సంఘాలు మారాయి కానీ సమస్య సమస్యగానే ఉంది
- కొన్ని రాష్ట్రాలలో పోరాడితేనే పాత పెన్షన్ విధానం అమల్లోకి వచ్చింది
- కేంద్ర ప్రభుత్వం యుపిఎస్ అనే మహమ్మారిని వదిలిపెట్టారు.
- ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా అందరం ఏకమవుదాం. పాత పెన్షన్ విధానాన్ని సాధిద్దాం
- టిఎస్ సిపిఎస్ఈయు రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థిత ప్రజ్ఞ




సిద్దిపేట పవర్ దినపత్రిక: సిపిఎస్, యుపిఎస్ కి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరం ముందుకు అడుగు వేయాలని టిఎస్ సిపిఎస్ఈయు రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థిత ప్రజ్ఞ అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని వయోలా గార్డెన్లో టిఎస్ సిపిఎస్ఈయు జిల్లా అధ్యక్షులు చేగూరి దేవరాజ్ ఆధ్వర్యంలో యుపిఎస్ పెన్షన్ స్కీం ను వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత్ పరిషత్ టీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ఆత్మగౌరవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వం ఏర్పడిన సీఎం రేవంత్ రెడ్డి హామీని నెరవేర్చలేదన్నారు. ప్రతి ఉద్యోగికి కావాల్సింది సెక్యూరిటీ, సేఫ్టీ దానికి భావజాలాలు, కులాలు సంఘాలు అనవసరమని పాత పెన్షన్ అమలయ్యేదాకా పోరాటమే తమ ఏకైక ఎజెండా అని అన్నారు. 2004 లో వచ్చిన ఎంపీఎస్ పై ఆనాడు సంఘాలు, మనమందరం మూకుమ్మడిగా దాడి చేసినట్లు ఉండి ఉంటే ఇప్పుడు ఈ పోరాటాల చరిత్ర ఉండేది కాదని గుర్తు చేశారు. రైతు చట్టాలను వెనక్కి తీసుకోవాలని ఉత్తరప్రదేశ్, హర్యానా, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో రైతులందరూ ఏకమై పోరాటం చేస్తే రైతు చట్టాన్ని వెనక్కి తీసుకోవడం జరిగిందన్నారు. మనమందరం కూడా ఏకమై సిపిఎస్ యుపిఎస్ పై వ్యతిరేకంగా పోరాడితే పాత పెన్షన్ విధానం అమల్లోకి వస్తుందని దానికి ప్రతి ఒక్కరు మార్చి 2న ధర్నా చౌక్ వద్ద జరిగే యుపిఎస్ సిపిఎస్ పై యుద్ధభేరి ని విజయవంతం చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాడుదాం మన హక్కులను మనం సాధించుకుందాం అని అన్నారు. ఎంతోమంది ఉపాధ్యాయ సంఘాలను ఆసరా చేసుకుని రాజకీయంగా లబ్ధి పొందారు కానీ తమ సమస్యల మాత్రం సమస్యల గానే మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా మడమతిప్పకుండా ముందుకు అడుగులు వెయ్యాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిఎస్ సిపిఎస్ఈయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల్ శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరాకుల శ్రీనివాస్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మల్లికార్జున్, జిల్లా ప్రధాన కార్యదర్శి శశి యాదవ్, జగదీష్ ప్రవీణ్, సిపిఎస్ సంఘ సభ్యులు, ఉద్యోగ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## నేడు సిద్దిపేటలో చత్రపతి శివాజీ ర్యాలీ

సిద్దిపేట పవర్ దినపత్రిక: ఛత్రపతి శివాజీ జయంతి ని పురస్కరించుకొని హిందూ వాహిని సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో... సిద్దిపేట పట్టణంలో సాయంత్రం 4 గంటలకు శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం నుండి బైక్ ర్యాలీ ఆరంభమై పట్టణ పురవీధుల గుండా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, ఛత్రపతి శివాజీ చౌక్ వద్దకు చేరుకుంటుంది. ఆ తదుపరి చత్రపతి శివాజీ చౌక్ వద్ద సాయంత్రం 6 గంటలకు బహిరంగ సభ ఉంటుంది. ఈ సభలో ముఖ్య అతిథులు బిశ్రీ భువనేశ్వరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ పూజ్య కమలానంద భారతి , ప్రధాన వక్త సామాజిక సమరసత తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ శ్రీ అప్పాల ప్రసాద్ ప్రసంగించనున్నారు. ఆ తదుపరి అన్నప్రసాద వితరణ అనంతరం కార్యక్రమం ముగియనుంది. కావున మీరు, మీ సకుటుంబ సపరివారంతో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని వేడుకుంటున్నాము.




# వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలి





సిద్దిపేట పవర్ దినపత్రిక: హైదరాబాద్ నుండి ఇతర ముఖ్య కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సాగునీరు, త్రాగునీరు, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రబీ సీజన్ కు సాగునీటి సరఫరా, యూరియా కొరత, రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వచ్చే వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ ని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ రంగానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో విద్యుత్ వినియోగంపై అధికారులతో సమీక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రైతు భరోసా పథకం క్రింద అర్హులైన అందరికీ పథకం అందించే విధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని, రేషన్ కార్డుల కొరకు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి శాసనమండలి సభ్యుల ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసిన వెంటనే అర్హులైన వారందరికీ అందించే విధంగా చర్యలు సుకుంటున్నామని తెలిపారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా జిల్లాలోని మారుమూల ప్రాంతాల వరకు నీటిని అందించేందుకు అధికారుల సమన్వయంతో కార్యచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ అమీద్, ఆర్డీవోలు రామ్మూర్తి, సదానందం, జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, ఎస్ఇ ఆర్డబ్ల్యూఎస్ శ్రీనివాస చారి, జిల్లా వ్యవసాయ అధికారి రాధిక, డిపిఓ దేవకీదేవి, డిస్టిక్ ఇరిగేషన్ ఆఫీసర్. విద్యుత్ శాఖ ఎస్ఇ సంబంధిత శాఖల అధికారుల తదితరులు పాల్గొన్నారు.





## రంజాన్ మాసంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టండి

సిద్దిపేట పవర్ దినపత్రిక: మార్చ్ రెండవ తేదీ నుండి ప్రారంభమయ్యే రంజాన్ మాసంలో చేయాల్సిన ఏర్పాట్ల పై డా,, బి ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆరవ ఫ్లోర్ కాన్ఫరెన్స్ హాల్ లో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్షా సమావేశంలో హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో రంజాన్ మాసంలో తీసుకోవాల్సిన చర్యల పై దిశా నిర్దేశం చేశారు. జీహెచ్ఎంసీ రంజాన్ నెల లో నగరంలో పరిశుభ్రత విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి తెలిపారు. మసీదు ,ఈద్గా ల వద్ద ప్రత్యేక శానిటేషన్ బృందాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీధి దీపాలు మరమత్తులు ,తాత్కాలిక లైట్ ల ఏర్పాటు చేస్తామని జీహెచ్ ఎంసీ కమిషనర్ తెలిపారు. రోడ్ల మరమత్తులు పూర్తి చేస్తామని వెల్లడించారు. మక్కా మసీద్ , రాయల్ మాస్క్, మిరాలం ఈద్గా వద్ద ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తున్నామని పేర్కొన్నారు. రాత్రి సమయంలో దోమల నివారణకు జిహెచ్ఎంసి ఎంటమాలజీ టీం ద్వారా ఫాగింగ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మసీదు ల వద్ద ప్లాస్టిక్ కవర్ ల పంపిణీ చేస్తున్నామన్నారు. అన్ని డిపార్ట్మెంట్స్ కలిపి ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రత్యేక అధికారులను నియమించి సమన్వయం చేస్తున్నామని తెలిపారు.వాటర్ వర్క్ మసీదులు , ఈద్గాల వద్ద వాటర్ ప్యాకెట్స్ లో ఏర్పాటు , తాగునీటి అవసరాల దృశ్య ప్రత్యేక ట్యాంకర్లు ఏర్పాటు. మసీద్ లకు వెళ్లే దారిలో డ్రైనేజీల రిపేర్ పూర్తి చేస్తున్నామని వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి తెలిపారు. వేసవికాలం దృశ్య విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో రంజాన్ నెలలో మొబైల్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. డిమాండ్ తగ్గ సప్లై ఉండేలా ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. మసీదుల వద్ద ఈద్గల వద్ద విద్యుత్ ఎమర్జెన్సీ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మసీదుల వద్ద టెంట్లు ఏర్పాటు చేయడంతో పాటు క్యూలైన్ ల కోసం బారికేట్లు ఏర్పాటు చేయడానికి ఆర్ అండ్ బి విభాగం సిద్ధంగా ఉందని అధికారులు వెల్లడించారు. రంజాన్ నెల నేపథ్యంలో ప్రజలకు పాల ఇబ్బందులు లేకుండా ఉండడానికి అవసరాలకు తగిన పాలను సరఫరా చేస్తామని డైరీ అధికారులు తెలిపారు. ముస్లిం ఉద్యోగులకు సాయంత్రం నాలుగు గంటలకే విధులు ముగించేలా ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశామని జెఏడి అధికారులు తెలిపారు.రంజాన్ పండగ దృశ్య ప్రజలకు ఇబ్బందులు కలగకుండా షాపింగ్ చేసుకోవడానికి ట్రాఫిక్ ను నియంత్రిస్తూ అర్ధరాత్రి వరకు వీధి వ్యాపారాలు కొనసాగించడానికి అనుమతించాలని పోలీస్ అధికారులను ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు విజ్ఞప్తి చేశారు. రంజాన్ పండుగ దృశ్యం ట్రాఫిక్ పేరుతో ఇబ్బందులు కలిగించకూడదని కోరారు. పండగ రోజు ట్రాఫిక్ మళ్లింపుల పై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. పండగ దృశ్య ప్రజలకు ఇబ్బందులు కలవకుండా వైద్య అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఈద్గాలు మసీదుల వద్ద హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని నిరంతరం వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. రంజాన్ నెలలో ముస్లిం సోదరులకు పండగ నిర్వహించుకోవడానికి సమయానికి రేషన్ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, తెలంగాణ మైనారిటీ వెల్ఫేర్ స్పెషల్ సెక్రటరీ తౌసిఫ్ ఇక్బాల్ , ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు, ఫహీం ఖురేషి మైనార్టీ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ వైస్ చైర్మన్ ,తెలంగాణ వక్ఫ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ , హజ్ కమిటీ చైర్మన్ సయ్యద్ గులాం అఫ్జల్ బియబని ,మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబెతుల్లా కొత్వాల్ ,మైనార్టీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ , ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్బిన్ హందాన్ , బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, జీహెచ్ ఎంసీ కమిషనర్ ఇలంబర్తి , హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి వివిధ అధికారులు





## మూడు జన్మలెత్తిన బీఆరెస్ అధికారంలోకి రాలేదు

సిద్ధిపేట పవర్ దినపత్రిక: కెసిఆర్ బిఆర్ఎస్ నాయకులు తలకిందులుగా తపస్సు చేసిన మూడు జన్మలు ఎత్తిన బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ అధికారంలోకి రాదు అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎన్ని మాయమాటలు చెప్పిన మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో లేరు అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని బిఆర్ఎస్ బిజెపి చీకటి స్నేహం బయటపడిందని బిజెపిని గెలిపించేందుకే బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదు అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ పార్టీ ఇంటికి పరిమితం అవుతుందని గ్రామస్తులు ఊర్లోకి వస్తే తగిన బుద్ధి మీకు చెప్పడం ఖాయమని అన్నారు. మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని స్వయంగా మీ స్నేహమైన పార్టీ బిజెపి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో నిండు సభలో చెప్పింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. బిజెపిని ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించేందుకు బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్యారంటీలు అమలు చేసినందుకే ప్రజల నుండి వస్తున్న సానుభూతి ఓర్వలేకే బిఆర్ఎస్ నాయకులు తొండి మాటలు మాట్లాడుతున్నారు అని అన్నారు. కెసిఆర్ లాగా ఫామ్ హౌస్ నుండి పాలన సాగడం లేదని ప్రజల మధ్యలో నుండే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతున్నది అని అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించకుండా ప్రజల మనసులు గెలిచేలా ప్రతిపక్ష పార్టీగా మీరు వ్యవహరించాలని అన్నారు.

